# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 402 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.03.07.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# చర్లపల్లిలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు...









**నివాస్ న్యూస్ ప్రతినిధి**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 02 –మేడ్చల్ జిల్లా కాప్రా మున్సిపల్ పరిధిలోని చెర్లపల్లి డివిజన్‌లో డాక్టర్స్ కాలనీలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఈ ప్రాంతంలో అనుమతులు లేకుండా బౌల అంతస్తుల నిర్మాణాలు, అనుమతులు లేకుండా రేకుల గదుల నిర్మాణం జరుగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులకు ఈ నిర్మాణాలపై ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకోవడం లేదు. స్థానికులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఈ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం, లంచాల ఆరోపణలు ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. ఇప్పటి వరకు ఈ సమస్యకు పరిష్కారం కనిపించడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుచున్నాను.

## ప్రైవేట్ డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక నెల పని చేయండి సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 2**

ప్రైవేట్ డాక్టర్లు సంవత్సరంలో ఒక్క నెల అయిన ప్రభుత్వ ఆసుపత్రిలో పని నేను విజ్ఞప్తి చేస్తున్నాను సీఎం రేవంత్ రెడ్డి

## ఇకపై విద్యార్థులకు హెల్త్ కార్డులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 2**

రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లు, గురుకుల విద్యార్థుల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డులు రూపొందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. అవసరమైతే కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

## పరువునష్టం కేసులో విచారణ వాయిదా

న్యూఢిల్లీ : **నివాస్ న్యూస్ ప్రతినిధి** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై దాఖలైన పరువునష్టం కేసు విచారణను సుల్తాన్‌పూర్‌లోని ఎంపి–ఎమ్మెల్యే కోర్టు బుధవారం జులై 14కి వాయిదా వేసింది. ఈ కేసుకు సంబంధించి నేడు ఒక సాక్షిని విచారించాల్సి వుందని, కానీ ఆయన హాజరుకాకపోవడంతో విచారణను వాయిదా వేయాల్సివచ్చిందని బిజెపి ఎమ్మెల్యే విజయ్ మిశ్రా తరపు న్యాయవాది సంతోష్ కుమార్ పాండే పేర్కొన్నారు.

## మాజీ సీఎంకేసీఆర్ షాకింగ్ నిర్ణయం లోకల్‌బాడీ ఎన్నికలకు ముందే ఛేంజ్.

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 2**



తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారానికి దూరమై రెండేళ్లు కావొస్తుంది.. రాష్ట్రంలో పదేళ్లు అధికారం చెలాయించిన గులాబీ బాస్.. మరో ఐదేళ్లు తామే అధికారంలో ఉంటామని భావించారు. కానీ.. ఎన్నికల ఫలితాలతో కేసీఆర్ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. అప్పటివరకు 100 సీట్లు గెలుస్తామని ధీమాలో ఉన్న గులాబీ పార్టీకి కాంగ్రెస్ పార్టీ దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. అయితే ఎన్నికలకు ముందే కొన్ని నియోజకవర్గాల్లో పార్టీ టికెట్లను కొత్త వారికి ఇద్దామని కేటీఆర్ మొత్తుకున్న కేసీఆర్ వినిపించుకోలేదని ప్రచారం జరిగింది. కానీ తీరా అధికారం కోల్పోయాక.. వాస్తవాన్ని ఇప్పుడు గ్రహించి.. పార్టీ ఇంచార్జ్‌లను మార్చేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ తరపున 39 మంది ఎమ్మెల్యేలుగా గెలిచారు. ఇందులో పదిమంది ఎమ్మెల్యేలు అధికార పార్టీలో చేరిపోగా.. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు ఆకస్మికంగా మృతి చెందారు. ఇందులో కంటోన్మెంట్‌లో నియోజకవర్గం ఒకటి.. ఈ నియోజకవర్గంలో బైపోల్ జరిగితే.. అక్కడ అధికార పార్టీ జెండా పాతింది. తాజాగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతి ఇక్కడ కూడా ఉప ఎన్నిక జరగబోతోంది. దాంతో ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి 27 మంది ఎమ్మెల్యేలే ఉన్నారు. ఇక ఓడినా నియోజకవర్గాల్లోనూ కొందరు నేతలు అధికార పార్టీలో చేరితే.. మరికొందరు నేతలు మృతి చెందారు.. ఇంకొందరు నేతలు రాజకీయంగా సైలెంట్ అయ్యారు. ఇవన్నీ గులాబీ పార్టీకి పెద్ద తలనొప్పిగా మారినట్టు తెలుస్తోంది. ఈ పరిస్థితులు ఇలాగే కంటిన్యూ అయితే.. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మరోసారి అధికారం కష్టమేనన్న భావన బలపడుతోందట.. అందుకే కనీసం 30 నియోజకవర్గాల్లో కొత్త అభ్యర్థులను వెతికే పనిలో గులాబీ పార్టీ ఉన్నట్టు తెలుస్తోంది. ఇటీవల పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనూ కొత్తవారికి ఇంచార్జ్‌లుగా అవకాశం దక్కలేదు. అక్కడ ఇంచార్జ్ పోస్టు కోసం చాలామంది లీడర్లు పోటీ పడ్డప్పటికీ.. గులాబీ బాస్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ ఇప్పుడు ఆలస్యం అమృతం విషం అన్న భావనకు కేసీఆర్‌కు వచ్చినట్టు తెలుస్తోంది. ఈ పది నియోజకవర్గాల్లో వీలైనంత త్వరగా కొత్త నేతలకు అవకాశం ఇచ్చేందుకు పలువురు నేతల పేర్లను పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. మరోవైపు గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొందరు గులాబీ లీడర్లు జనాలను పట్టి పీడించుకున్నారనే టాక్ ఉంది. వారి అనుచరుల అవినీతి అక్రమాలు, ఎమ్మెల్యేల అహంకారం.. పార్టీ బాగా మైనస్ అయ్యిందని బాస్ భావిస్తున్నారట. ఈ సంఖ్య దాదాపు 15 నుంచి 20 వరకు ఉండొచ్చని అంటున్నారు. వీరిని కూడా తప్పక మారిస్తే.. తప్ప మరో అవకాశం లేదని లెక్కలు వేసుకుంటున్నారట. అందుకే వీళ్లకు కూడా గుడ్‌బై చెప్పేసి కొత్త ముఖాల కోసం కేసీఆర్ వేట మొదలు పెట్టినట్టు తెలుస్తోంది. వాస్తవానికి ప్రస్తుతమున్న మాజీ ఎమ్మెల్యేలనే వచ్చే ఎన్నికల వరకు కంటిన్యూ చేద్దామని గులాబీ బాస్ భావించారట. కానీ చివరి నిమిషంలో మాత్రం వారిని మార్చేసి కొత్త ముఖాలకు అవకాశం ఇవ్వాలని అనుకున్నారట. అయితే వచ్చే ఎన్నికలకు వరకు పరిస్థితులు ఇలాగే కొనసాగితే.. పార్టీకి మరింత నష్టం తప్పదనే భావనకు గులాబీ బాస్ వచ్చినట్టు తెలుస్తోంది. అందుకే వారిని తప్పించి. కొత్తవారికి అవకాశం ఇవ్వాలని లెక్కలు వేసుకుంటున్నట్టు తెలుస్తోంది. మొత్తంమీద అధికారం కోల్పోతేగానీ వాస్తవంలోకి రానీ గులాబీ బాస్.. స్థానిక సంస్థల ఎన్నికల లోపు కొత్త ఇంచార్జ్‌లకు బాధ్యతలు అప్పగించి లోకల్ బాడీ ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో ఉన్నట్టు టాక్ వినిపిస్తోంది.. చూడాలి మరి కేసీఆర్ నిర్ణయంపై గులాబీ లీడర్లు ఊరుకుంటారా..! లేక బీఆర్ఎస్‌ను వీడి అధికార పార్టీలో చేరిపోతారా అనేది తెలియాలంటే కొద్దిరోజులు ఆగాలి.

## పవన్ పర్యటన ఏర్పాట్ల పరిశీలన

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



మార్కాపురం : పశ్చిమ ప్రకాశంలో ఇంటింటికీ కుళాయి కనెక్షన్‌ల ద్వారా తాగునీటి సరఫరా చేసేందుకు జలజీవన్ పథకం ద్వారా రూ. 1,290 కోట్ల వ్యయంతో నిర్మించే ప్రాజెక్టు శంకుస్థాపనకు ఈనెల4వ తేదీన డిప్యూటీ సిఎం కె పవన్‌కళ్యాణ్ మార్కాపురం పట్టణానికి రానున్నారు. శంకుస్థాపన కార్యక్రమం పట్టణశివారులోని తర్లుపాడు రోడ్డులో గల నరసింహాపురం ఇలాఖాలో జరగనుంది. ఈ మేరకు అధికార యంత్రాంగం పవన్ కళ్యాణ్ పర్యటన ఏర్పాట్లలో నిమగమైంది. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పర్యటనలో భాగంగా జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియాతో పాటు మార్కాపురంఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలు బుధవారం పరిశీలించారు. గతమార్చి8వ తేదీనసిఎం చంద్ర బాబు నిర్వహించిన సభా ప్రాంగణంలో పవన్ కళ్యాణ్ సభా వేదిక నిర్వహించేలాఅధికారులు చర్యలు తీసుకున్నారు. అప్పట్లో చంద్రబాబు హెలికాప్టర్ దిగిన ప్రదేశంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. పవన్ కళ్యాణ్ పర్యటనలో ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లుఉండాలనికలెక్టర్‌తమీమ్‌అన్సారియా అధికార యంత్రాంగానికిసూచనలుచేశారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాగ్, పాల్గొన్నారు.






## మంగళగిరి తాడేపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 2**

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రారంభించిన మంత్రి లోకేష్. లోకేష్‌కు ఘనస్వాగతం పలికిన మంగళగిరి ప్రజలు. ఇంటింటికి వెళ్తూ ఏడాది పాలనలో ఏం చేసిందనేది ప్రజలకు వివరిస్తున్న లోకేష్. ఏడాదిలో ప్రతి ఇంటికి మంచి జరిగిందని లోకేష్‌కు వివరిస్తున్న ప్రజలు

# కెనరా బ్యాంక్ 120వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను పాఠశాల ఆవరణలో వివిధ మొక్కలు నాటడం నిర్వహించాము.

## ఎమ్ పీ పీ ఎస్ పాఠశాల హెచ్ ఎమ్.







మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 02 నివాస్ న్యూస్ ప్రతినిధి:- ఈరోజు మన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో శామీర్‌పేట్ మండలం మున్సిపాలిటీలోని సింగైపల్లి గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో కెనరా బ్యాంక్ 120వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను పాఠశాల ఆవరణలో వివిధ మొక్కలు నాటడం నిర్వహించాము. ఎమ్ పీ పీ ఎస్ పాఠశాల హెచ్ ఎమ్ రామిడి వెంకట్రామ్ రెడ్డి, పాఠశాల సిబ్బంది బి. మురళి మరియు మాజీ కౌన్సెలర్ కె. సురేష్‌తో పాటు మా ఎల్ బీ ఓ సిబ్బంది, వారి ఇంటర్వెల్ సెషన్‌లో పాఠశాల పిల్లలు పాల్గొన్నారు. సి శివప్రసాద్ ఎల్ డీ ఎమ్ మేడ్చల్ మల్కాజ్‌గిరి

# 4.న కాంగ్రెస్ సమ్మేళనానికి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే రాక




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. విజయవంతానికి అంతసమిష్టిగా కృషి చేయాలి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మక్తల్ నియోజకవర్గం పార్టీ నేతలతో మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళన నిర్వహించనున్నామని మహబూబ్ నగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ పృథ్వీ చౌదరి కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి తెలిపారు ఈ సమ్మేళనానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ కర్గే హాజరవుతారని చెప్పారు, ఇట్టి సభను విజయవంతం చేయాలని వారి సందేశాన్ని ప్రజలకు చేరవేయాలి అన్నారు, ఇట్టి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ,మండల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మీనాక్షీ నటరాజన్



**పటాన్‌చెరు: జులై 2 (నివాస న్యూస్ ప్రతినిధి)**

పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచీ కెమికల్స్ పరిశ్రమలో ఇటీవల జరిగిన పేలుడు ఘటన నేపథ్యంలో, ఈ రోజు సంఘటనా స్థలాన్ని ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షీ నటరాజన్ సందర్శించారు. వారితో పాటు టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనరసింహ, జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ కలిసి పరిశ్రమ పరిసరాలను పరిశీలించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు సంఘటనా ప్రాంతంలోని పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకొని, బాధిత కుటుంబాలకు అన్ని విధాలా ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అలాగే వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు.

# ఘనంగా బిజెపి.రాష్ట్ర నాయకుడు కొండయ్య 61వ జన్మదిన వేడుకలు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య అన్న గారి 61వ జన్మదినాన్ని పురస్కరించుకొని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పేదలకు చీరలు పంపిణీ మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్లు, పండ్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమశేఖర్ గౌడ్, కల్లూరి నాగప్ప, జయానంద రెడ్డి, విద్యాసాగర్ , ప్రతాప్ రెడ్డి, కనకరాజు,లక్ష్మణ్ బిజెపి అర్బన్%డ% రూరల్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,ఉమ్మడి మాగనూరు మండల అధ్యక్షులు నల్లెనర్సప్ప , మాజీ సర్పంచ్ జగన్నాథం,సుకన్య శేఖర్ , మాజీ సర్పంచ్ జగన్నా థం , సూర్య ఆంజనేయులు, కురువ సత్యం, వెంకటేశ్వర్ రెడ్డి,స్వాగత్ సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి,మాజీ అధ్యక్షులు నారాయణ, శ్రీనివాసులు,మాజీ కౌన్సిలర్ కొండయ్య, రేణుక నరసింహ, బుగ్గన, కావలి సత్యనారాయణ, నరేందర్, ప్రతాప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు నరేందర్, కురువ లింగం, అశోక్ గౌడ్, టప్ప అశోక్, తిమ్మప్ప, దండు రాఘవేందర్, విద్యాసాగర్, శివరాములు, రాజశేఖర్, రంకుల శ్రీనివాసులు ,సత్య శ్రీనివాసులు, శ్రీకాంత్, బీజేవైఎం జిల్లా నాయకులు మహేష్ సాగర్, మంజునాథ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పీకే నరసింహ, రాకేష్, బ్యాటరీ రాజు, హనుమంతు,శ్రీనివాసులు, కృష్ణ, అంజనేయులు, చెన్నప్ప, తాయప్ప,నవీన్, నరసింహ,మల్లికార్జున్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ నది తీరా.ప్రాంత.ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.కృష్ణ మండలంలోని కృష్ణానది తీర ప్రాంత గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ శ్రీనివాసులు అన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా వానలు కురుస్తుండటంతో మంగళవారం కృష్ణానదిలో నీటి ప్రవాహం ఉధృతమవుతుందని తీర ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండేలా చేయాలని ముందు జాగ్రత్త చర్యలో భాగంగా కృష్ణ పోలీస్ స్టేషన్ అధికారులు, ప్రజలతో సమావేశం నిర్వహించారు.

# ఒకేరోజు రెండు అనాధ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించిన ఎం,డి,ఆర్ ఫౌండేషన్



పటాన్ చేరు: జులై 2 (నివాస్ న్యూస్ ప్రతినిధి) పటాన్చెరువు నియోజకవర్గ పరిధిలో ఎన్నో అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించిన మ్దర్ ఎం,డి,ఆర్ ఫౌండేషన్, ఈరోజు లింగంపల్లి ఫ్లైఓవర్ కింద చనిపోయి పడి ఉన్న ఒక శవాన్ని గుర్తించిన పోలీసులు అంత్యక్రియల కోసం ఎం,డి,ఆర్ ఫౌండేషన్ ను సంప్రదించడం జరిగింది, అలాగే కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని యాచకుడు చనిపోయిన విషయం తెలిసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగ వాళ్లకి ఎవరూ లేకపోవడంతో ఎం,డి,ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. సమాజం పట్ల మాకు ఉన్న బాధ్యతను నిర్వర్తించడానికి ఎప్పటికీ దేవేందర్ రాజు, పృథ్వీరాజ్ సహకారంతో కృషి చేస్తామని ఎం,డి,ఆర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు అన్నారు.

# లేబర్ కోడ్స్‌తో తీరని నష్టం

పెద్దారవీడు : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 9వ తేదీన దేశ వ్యాప్తంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం రఫీ విజ్ఞప్తి చేశారు. పెద్దారవీడు మండలంలోని దేవరాజుగట్టులో సిఐటియు మండల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రఫీ మాట్లాడారు. లేబర్ కోడ్‌లు కార్మికులకు తీరని నష్టం కలిగిస్తాయన్నారు. ఆ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. రైతుకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింపజేయా లన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపిం చారు. కార్మికవర్గం బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేశారన్నారు. కనీస వేతన చట్టాన్ని, సమ్మె చేసే హక్కును, హరించే విధంగా కోడ్‌లో ఉండబోతున్నాయన్నారు.

# పేలుడు ఘటనపై చేతులెత్తేసిన కంపెనీ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం -గడిల శ్రీకాంత్ గౌడ్

-తమ ఆత్మీయుల మృతదేహాలను చివరిచూపుకుకైనా నోచుకోని కుటుంబ సభ్యులు
-సహాయక చర్యలో పూర్తిగా విఫలమైన రాష్ట్ర, జిల్లా యంత్రాంగం

**పటాన్ చెరు: జూలై 2 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

పాశామైలారం లో వరుసగా మూడవ రోజు సిగాచి పరిశ్రమను పరిశీలించిన పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ హృదయాలను కలచివేసిన సిగాచి పేలుడు ఘటన జరిగి మూడు రోజులు గడుస్తున్నా పూర్తి స్థాయిలో వివరాలను వెల్లడించకుండా కంపెనీ యాజమాన్యంతో కుమ్మకైన రాష్ట్ర మంత్రులు మరియు జిల్లా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన మండిపడ్డారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి కుటుంబ పోషణకై పొట్ట చేత పట్టుకొని వచ్చి ఎన్నో సంవత్సరాలుగా కెమికల్ కంపెనీ లలో పని చేస్తూ ప్రమాదానికి గురై మృత్యువాత పడిన కార్మికుల ఆచూకీ కుటుంబ సభ్యులకు తెలియజేయడంలో ఎందుకు మీరు ఇంత భాధ్యతరహితంగా వ్యవరిస్తున్నారో ఎవరికి అంతు పట్టడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్య మంత్రి గారు మంత్రులు వచ్చి నామమాత్రంగా నష్టపరిహారం ఇప్పిస్తామని చెప్పి పుట్టెడు దుఃఖంలో ఉన్నవారిని మభ్యపెట్టి చేతులు దులుపుకున్నారు. అసలు పరిశ్రమలో ప్రమాదం జరిగిన సమయంలో ఎంతమంది



పనిచేస్తున్నారో అందులో చికిస్తా పొందుతున్నవారు ఎంతమంది ?మరణించినవారు ఎంతమంది ? ఎన్ని కుటుంబాలకు వారికి సంబంధించిన మృతదేహాలను అప్పచెప్పారు? సంఘటన జరిగిన తరువాత అక్కడి పరిస్థితులను చూసి లెక్కలన్నీ తారుమారు చేసి హడావిడిగా సహాయక చేర్యాలను మూడు రోజులకే ముగించి చాలించుకున్నారు కానీ ఇంకా తమ ఆత్మీయుల ఆచూకీ తెలియక కంపెనీ బయట ఆసుపత్రుల బయట పడిగాపులు కాస్తున్న వారి కుటుంబ సభ్యులకు ఆండగా ఉండి పూర్తి స్థాయిలో విచారణ జరిగి వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని తెలియజేశారు.

# మేడారం మహా జాతర తేదీల ప్రకటన పట్ల మంత్రి సీతక్క హర్షం పూజారుల సంఘానికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి




పూజారుల (వడ్డెలు) సంఘం
శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర, మేడారం
శ్రీ సమ్మక్క - సారలమ్మ (తాడ్వాయి) మండలం,
ములుగు జిల్లా, తెలంగాణ రాష్ట్రం,
రిజిస్టర్ నెం : 22

సిద్దబోయిన జగ్గారావు
అధ్యక్షులు
(పూజారుల సంఘం)
సెల్ : 94410 02258

చందా గోపాల్‌రావు
కార్యదర్శి
(పూజారుల సంఘం)
సెల్ : 94947 52076

తేది : 01-07-2025

శ్రీయుత కార్యనిర్వహణాధికారి,
శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర,
మేడారం గ్రా।, ఎస్.ఎస్.తాడ్వాయి మం।,
ములుగు జిల్లా గారికి,

అయ్యా,

విషయము:- శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర, మేడారం - 2026 జాతర తేదీలు నిర్ణయించిన విషయము గురించి.

-0-

పై విషయములో తమతో మనవి చేయునది ఏమనగా, శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర, మేడారం గ్రామము, ఎస్.ఎస్. తాడ్వాయి మం।, ములుగు జిల్లా యొక్క జాతర తేదీలను ఈ క్రింద తెలిపినదాని ప్రకారంగా నిర్ణయించడం జరిగినది.

| | | |
|---|---|---|
| 28-01-2026 | బుధవారము | : సాయంత్రం 6 గం।। లకు శ్రీ సారలమ్మ అమ్మవారు గద్దెకు వచ్చుట మరియు శ్రీ గోవింద రాజు, పగిడిద్ద రాజులు గద్దెలకు వచ్చుట |
| 29-01-2026 | గురువారము | : సాయంత్రం 6 గం।। లకు శ్రీ సమ్మక్క అమ్మవారు గద్దెకు వచ్చుట |
| 30-01-2026 | శుక్రవారము | : మొక్కుబడులు సమర్పించుకొనుట |
| 31-01-2026 | శనివారము | : సాయంత్రం 6 గం।।లకు తిరిగి శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లు మరియు శ్రీ గోవింద రాజు, పగిడిద్ద రాజులు, వనప్రవేశం చేయుట. |

పై విధముగా పూజారుల సంఘం అందరం కలిసి నిర్ణయించడం జరిగినది. అట్టి ప్రతి ఇందువెంట జతచేయుచున్నాము.

తమ విధేయులు
(సిద్దబోయిన జగ్గారావు)
పూజారి సంఘం అధ్యక్షులు
శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర, మేడారం

ములుగు జిల్లా జులై, 02 నివాస్ న్యూస్ ప్రతినిధి: ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిన మేడారం మహా జాతర తేదీలను పూజారుల సంఘం అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క హర్షం వ్యక్తం చేశారు. శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర తేదిలను ప్రకటించిన పూజారుల సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. కోట్ల మంది భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగ కుండా విస్తృ త ఏర్పాట్లు చేస్తున్నట్టు మంత్రి సీతక్క ప్రకటించారు. ఇప్పుడు మహజాతర తేదీలను ప్రకటించడంతో... పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. రూ.110 కోట్లతో మేడారం లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. 2026 జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరగనుంది. 28న సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలకు వస్తారు. 29న సమ్మక్క తల్లి చిలకలగుట్ట నుంచి గద్దెలకు చేరుకుంటారు. 30న భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. 31న సాయంత్రం 6 గంటలకు అమ్మవార్ల వనప్రవేశం తో జాతర ముగుస్తుంది. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారంలో జరిగే మహా జాతర ఏర్పాట్లను మంత్రి సీతక్క పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగంతో సమీక్షలు నిర్వహిస్తూ పనులను పరుగులు పెట్టిస్తున్నారు. మేడారంలో శాశ్వత అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని మంత్రి సీతక్క ఒక ప్రకటనలో తెలిపారు....

# ట్రైబల్ వెల్ఫేర్ గురుకులంలో అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థికి సీట్లు కేటాయించాలి విద్యార్థి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం....

హనుమకొండ జిల్లా జూలై 2 నివాస్ న్యూస్ ప్రతినిధి:- హన్మకొండ: రాష్ట్రవ్యాప్తంగా ట్రైబల్ వెల్ఫేర్ గురుకులంలో అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థికి సీట్లు ఇవ్వాలని విద్యార్థి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో గురుకులాల కార్యదర్శి డి ఎస్ వెంకన్న కి మెమోరం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అజ్మీర వెంకట్ నాయక్ జీవీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గిరిజన విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలో చదివించే లేక వారి యొక్క తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు గురుకులాలలో నాణ్యతమైన విద్యను అందించడవే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగువేస్తుంది కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా గిరిజన విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థికి రాష్ట్ర వ్యాప్తంగా సీట్లు కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది లేనియెడల ఆందోళనలు పోరాటలు నిర్వహిస్తామని




హెచ్చరిక జారీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి భానోతు సునీల్ నాయక్ సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు భూక్య సమ్మలల్ తదితరులు పాల్గొన్నారు....

# రఘునందన్‌ను పరామర్శించిన బీజేపీ నేతలు : రామ్‌చందర్‌తో కీలక భేటీ





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై,02 నివాస్ న్యూస్ ప్రతినిధి:- పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావు కాలికి శస్త్రచికిత్స జరగడంతో, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సీనియర్ నాయకుడు డాక్టర్ టి. రమేష్ బాబు నేతృత్వంలో బీజేపీ నాయకులు ఆయనను యాశోద ఆసుపత్రిలో పరామర్శించారు. ఎంపీ రఘునందన్ రావు త్వరగా కోలుకొని తిరిగి ప్రజాసేవలో కొనసాగాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పార్టీ సంబంధిత అంశాలపై నాయకులు పరస్పరం చర్చించుకున్నారు. పార్టీ వ్యూహాలు, కార్యకలాపాలపై చర్చ జరిపినట్లు సమాచారం. అనంతరం, ఇటీవల రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా నియమితులైన రామ్‌చందర్‌ను డాక్టర్ టి. రమేష్ బాబు ఇతర నాయకులతో కలిసి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై కీలక చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. పార్టీని గ్రామ స్థాయిలో బలపర్చే దిశగా నాయకులు అభిప్రాయాలు పంచుకున్నారు....

# అగ్నిమాపక కేంద్రం స్థలాన్ని శుభ్రం చేయండి -మున్సిపల్ కమీషనర్ కి వినతిపత్రం



బొల్లారం: జులై 2 నివాస్ (న్యూస్ ప్రతినిధి) బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో కొన్ని సంవత్సరాలక్రితం అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కోసం ప్రభుత్వం స్థలాన్ని కేటాయించింది. అట్టి స్థలంలో అధికారులు అగ్నిమాపక కేంద్రం నిర్మాణం చేపట్టలేదు. బుధువారం బాలాజీ నగర్ కి చెందిన కొంతమంది యువత గుండ్ల భార్గవ్ రెడ్డి ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపల్ కమీషనర్ బి. కిషన్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం బాలాజీ నగర్ లో నిరూపయోగంగా ఉన్న అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చెసిన స్థలాన్ని శుభ్ర పరిచి యువత అందులో అట స్థలంగా వాడుకునేందుకు అవకాశం కల్పించాలంటూ వినతిపత్రం అందచేశారు. ఇప్పటికే ఆ స్థలంలో భవన వ్యర్థాలు, చెత్త, చెదారంతో పాటు కొన్ని నిరూపయోగ మొక్కలతో నిండిపోయిందని అట్టి స్థలన్ని శుభ్ర పరిచి యువకులకు క్రీడా సామర్థ్యం పెంచుకోవడానికి ఆ స్థలాన్ని శుభ్రం చేయించాలని ఒక వినతిపత్రం ఇచ్చారు. అనంతకుముందు బాలాజీ నగర్ యువకులు కమిషనర్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ నరసింహులు, హరీష్, అర్జున్, ఆనంద్, ఆదర్శ్, యువరాజ్, విజయ్, ప్రిన్స్, కుందన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఆదర్శం ఎంఇఓ డాక్టర్ ప్రభు దయాల్

**సామాజిక బాధ్యతను నిర్వర్తించిన: ఎంఈఓ ప్రభుదయాల్**




నివాస్ న్యూస్ కొత్తగూడెం : జిల్లాలో నిరవధికంగా కురుస్తున్న వర్షాల కారణంగా కొత్తగూడెం రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల రహదారిపై నిలిచిన వర్షపు నీటి నిల్వలను పాఠశాల హెచ్ఎం కొత్తగూడెం ఎంఈఓ ప్రభుదయాల్ కాలువలు తీసి స్వయంగా తొలగించే ప్రయత్నం చేశారు. ఈ విధంగా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని నవ సమాజ నిర్మాణం, ప్రకృతి పర్యావరణ కోసం, కాలుష్యత్తు సమాజం కోసం కృషి చేయాలని పలువురు అంటున్నారు.

# విద్యా నగర్ ఎస్.బి.ఐ మేనేజర్ గా చందు లాల్ కు మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ డాక్టర్ వీర బాబు



నివాస్ న్యూస్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచు పల్లి మండలం విద్యా నగర్ ఎస్.బి.ఐ మేనేజర్ గా చందు లాల్ నూతన బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో ఆరాధ్య హాస్పిటల్ ప్రముఖ డాక్టర్ వీర బాబు,నవీన్ శాల్వతో సత్కరించి ఓ మొక్కను అందజేశారు.ఏదైనా శుభ పరిణామం నాడు మొక్కలు నాటడం కాని బహుమ బహుమతిగా ఇవ్వడం ఇప్పుడు భద్రాద్రి జిల్లాలో బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది.ఒక్కరూ ఇప్పుడు మొక్కలను అందించడం వల్ల వాతావరణ సమతుల్యం అవుతుందని అంటున్నారు.ఈ కార్యక్రమంలో భీముడు, రాంబాబు,నవీన్ రాంబాబు ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు కొనుగోలు వేగవంతం చేయండి

పర్చూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి నల్లబర్లీ పొగాకు కొనుగోలును వేగవంతం చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి కోరారు. మార్క్ఫెడ్ కొనుగోలు కేంద్రాల నుంచి సరైన సమాచారం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పర్చూరు ఎఎంసిలో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం నాయకులతో కలిసి బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ చిన్న, సన్న కారు రైతులకు సంబంధించిన పొగాకును ముందుగా కొనుగోలు చేయాలన్నారు. తమ ఫోన్కు వచ్చిన మెసేజ్లు చూసుకోవడంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఏ రోజు ఏ రైతు సరుకును కొనుగోలు చేస్తారో ఆ వివరాలను ముందుగానే ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో సమాచారం అందుబాటులో ఉంచాలని కోరారు. ఆ సమాచారాన్ని వ్యవసాయ సిబ్బంది ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలన్నారు.

# నా జీవితంలో ఇన్ని డ్రామాలు ఎప్పుడూ చూడలేదు సీఎం



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 2**

సింగయ్య భార్య వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు స్పందించారు. కుప్పంలో మాట్లాడుతూ.. సింగయ్య భార్యను పిలిపించి మేనేజ్ చేసి.. మా భర్త కారు కింద పడితే ఏమి కాలేదు దారిలోనే ఎదో జరిగిందని చెప్పించారని విమర్శించారు. కోడికత్తి డ్రామా, గులకరాయి డ్రామా, ఇలా ఇన్ని డ్రామాలు నా జీవితంలో ఎప్పుడూ చూడలేదని మండిపడ్డారు.

# ఉపాధి కూలీలకు గుడ్ న్యూస్ అకౌంట్లోకి డబ్బులు జమ!



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 2**

ఉపాధి హామీ కూలీలకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పెండింగ్ బిల్లులు రూ.528 కోట్లు ఉంటే.. వాటిలో రూ.350 కోట్లకు పైగా నిధులను వెండర్ల ఖాతాల్లో జమ చేసింది. మిగిలిన రూ.178 కోట్ల నిధులను బుధవారం విడుదల చేస్తారు. పది రోజుల్లో మరో రూ.672 కోట్లు విడుదల చేయనున్నారు. కేంద్రం నిధులు ఆలస్యం చేయడంతో గతేడాది డిసెంబర్ నుంచి బిల్లులు ఆగిపోయాయి. కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చించిన అనంతరం రూ.900 కోట్లు విడుదలయ్యాయి.

# నేటి నుంచి రెండ్రోజులు కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటన.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 2**

శాంతిపురం మండలం, కుప్పం మున్సిపాలిటీ పరిధిలో సీఎం పర్యటన. మధ్యాహ్నం శాంతిపురం మండలం తుమ్మిశి హెలిపాడుకు చేరుకోనున్న సీఎం. మధ్యాహ్నం ఏపీ మోడల్ స్కూల్ వద్ద సీఎం చంద్రబాబు బహిరంగ సభ. పలు ప్రారంభోత్సవాలు, సంక్షేమ పథకాల పంపిణీ చేయనున్న సీఎం. బహిరంగసభ తర్వాత తిమ్మరాజుపల్లెకు వెళ్లనున్న సీఎం. తిమ్మరాజుపల్లెలో ఇంటింటా ప్రజలతో మాటామంతీ కార్యక్రమం. రాత్రికి శివపురంలోని తన స్వగృహంలో సీఎం బస.

# నేటి నుంచి ప్రధాని మోదీ విదేశీ పర్యటన.



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 2**

ఎనిమిది రోజుల పాటు ఐదు దేశాల్లో పర్యటించనున్న మోదీ. బ్రెజిల్, ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, నమీబియా దేశాల్లో పర్యటించనున్న మోదీ. బ్రెజిల్లో జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం.. బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్న మోదీ. మోదీ ఐదు దేశాల్లో పర్యటించడం ఇది రెండోసారి.

# జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు

పటాన్ చేరు: జులై 2 (నివాస న్యూస్ ప్రతినిధి) లయన్స్ క్లబ్ ఆప్ పటాన్చెరు 320డి ఆధ్వర్యంలో ఈ రోజు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భముగా ఇద్దరు వైద్యులను సన్మానం చేసి జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కంటి వైద్య శిభిరాన్ని నిర్వహణ చేసి 200 మందికి కంటిపరీక్షలు నిపుణులైన కంటి వైద్యుల చేత చేయించినట్లు తెలిపారు. శ్రీ సాయివిద్యాలయం బీరంగూడలోజరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పటాన్ చెరువు ఫౌండర్ ప్రెసిడెండ్ లయన్ యం.జైపాల్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ ఛైర్మెన్ లయన్ బి.వెంకటేశ్వర్లు, జోన్ ఛైర్మెన్ లయన్ రమేశ్ బాబు, లయన్స్ క్లబ్ ఆప్ పటాన్ చేరు ప్రెసిడెంట్ లయన్ ప్రకాశ్ రావు, ట్రెజరర్ లయన్ ఫహీమ్, లయన్ రాజేందర్ సింగ్ పాల్గొన్నారు.



# వాణిజ్య ఒప్పందంపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు

**వ్యవసాయంపై పట్టు వీడని భారత్!**
**భారత్తో త్వరలో వాణిజ్య ఒప్పందం ఉంటుందన్న డొనాల్డ్ ట్రంప్**
**చాలా తక్కువ సుంకంతో ఈ డీల్ కుదురుతుందని ఆశాభావం**
**వాషింగ్టన్లో కీలక దశకు చేరుకున్న ఇరు దేశాల మధ్య చర్చలు**
**వ్యవసాయ రంగంపై ఏమాత్రం పట్టు వీడని భారత ప్రతినిధులు**
**జూలై 9 డెడ్లైన్.. చర్చలు విఫలమైతే 26 శాతం సుంకాల భారం**

**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 2**




భారత్, అమెరికా మధ్య వాణిజ్య సంబంధాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరు దేశాల మధ్య అతి త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరనుందని, ఈ ఒప్పందం చాలా తక్కువ సుంకాలను కలిగి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న వాణిజ్య చర్చల నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

మంగళవారం స్థానిక కాలమాన ప్రకారం ట్రంప్ మాట్లాడుతూ, "భారత్తో మేము ఒక ఒప్పందం కుదుర్చుకోబోతున్నామని నేను భావిస్తున్నాను. ఇది భిన్నమైన ఒప్పందంగా ఉంటుంది. మేం భారత మార్కెట్లోకి వెళ్లి పోటీ పడటానికి వీలు కల్పించే డీల్ అది. ప్రస్తుతానికి భారత్ ఎవరినీ అనుమతించడం లేదు. కానీ, వారు అనుమతిస్తారని నేను నమ్ముతున్నాను. అలా చేస్తే, చాలా తక్కువ సుంకంతో మేము ఒప్పందం చేసుకుంటాం" అని స్పష్టం చేశారు.

మరోవైపు వాషింగ్టన్లో జరుగుతున్న వాణిజ్య చర్చలు కీలక దశకు చేరుకున్నాయి. జూలై 9 గడువు సమీపిస్తుండటంతో వ్యవసాయ సంబంధిత అంశాలపై భారత్ తన వైఖరిని మరింత కఠినతరం చేసినట్లు ప్రభుత్వ వర్గాలు సోమవారం తెలిపాయి. చీఫ్ నెగోషియేటర్ రాజేశ్ అగర్వాల్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం చర్చల నిమిత్తం తమ పర్యటనను పొడిగించుకుంది. గత వారం గురు, శుక్రవారాల్లో జరగాల్సిన చర్చలు, ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు ఇరు దేశాలు తీవ్రంగా ప్రయత్నిస్తుండటంతో పొడిగించడం జరిగింది.

ట్రంప్ హయాంలో విధించి, ప్రస్తుతం 90 రోజుల పాటు తాత్కాలికంగా నిలిపివేసిన 26 శాతం పరస్పర సుంకాలు తిరిగి అమల్లోకి రాకుండా ఉండేందుకు ఈ చర్చలు కీలకంగా మారాయి. ఒకవేళ జూలై 9 లోపు ఒప్పందం కుదరకపోతే ఈ సుంకాలు వాటంతట అవే మళ్లీ అమల్లోకి వస్తాయని ఓ సీనియర్ అధికారి తెలిపారు.

భారత్లో వ్యవసాయ రంగం రాజకీయంగా అత్యంత సున్నితమైనది కావడంతో కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో పట్టుదలతో వ్యవహరిస్తోంది. దేశంలో అధిక శాతం చిన్న, సన్నకారు రైతులు ఉండటంతో వ్యవసాయ రంగంలో రాయితీలు ఇవ్వడం ఆర్థికంగా, రాజకీయంగా సవాలుతో కూడుకుంది. ముఖ్యంగా ఇప్పటివరకు ఏ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంలోనూ భారత్ తన పాల (డెయిరీ) రంగాన్ని విదేశీ పోటీకి తెరవలేదు. అమెరికా ఒత్తిడి ఉన్నప్పటికీ ఈ విషయంలో వెనక్కి తగ్గేందుకు భారత్ సిద్ధంగా లేదని తెలుస్తోంది.

యాపిల్స్, నట్స్, జన్యుపరంగా మార్పు చేసిన పంటలు వంటి తమ వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలను తగ్గించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. దీనికి బదులుగా వస్త్రాలు, రత్నాలు-ఆభరణాలు, తోలు వస్తువులతో పాటు రొయ్యలు, నూనె గింజలు, ద్రాక్ష, అరటి వంటి తమ వ్యవసాయ ఉత్పత్తులకు అమెరికా మార్కెట్లో ప్రాధాన్యత కల్పించాలని భారత్ కోరుతోంది.

ఈ తాత్కాలిక ఒప్పందంతో పాటు 2024 చివరి నాటికి ఒక సమగ్ర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (%దీూా%) మొదటి దశను పూర్తి చేయాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ప్రస్తుతమున్న 191 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు పెంచడమే అంతిమ లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి.

# పాశమైలారం ప్రమాదంలో సంచలన విషయాలు వారి బూడిద కూడా దొరకని పరిస్థితి.

**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 2**



పాశమైలారం పారిశ్రామికవాడలో సిగాచీ పరిశ్రమలో రియాక్టర్ పేలి భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య గంట గంటకు పెరుగుతుంది. ఇప్పటికే 45 మంది ప్రాణాలు కోల్పోగా మరో 10 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. దీంతో ఈ ప్రమాదం రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద ఇండస్ట్రియల్ ప్రమాదంగా నిలిచిపోయింది. కాగా ప్రస్తుతం మరో 30 మంది శిథిలాల కింద ఉండటంతో వారి కోసం రెస్క్యూ కొనసాగుతోంది. అయితే ఈ ప్రమాదంపై తాజాగా సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. శాస్త్రవేత్తలు, నిపుణుల ప్రకారం.. కెమికల్ ఫ్యాక్టరీలో ఉపయోగించే ఎయిర్ వాక్స్/ డ్రయ్యర్ పేలిన సమయంలో ఎవరైనా ఉంటే వారి బూడిద కూడా దొరికే అవకాశం లేదని చెబుతున్నారు. గతంలో కొన్ని ప్రాంతాల్లో ఇలాంటి ప్రమాదాలు జరిగిన సమయంలోను ఇలానే అయిందని అధికారులు గుర్తు చేస్తున్నారు. ముఖ్యంగా ఎయిర్ వాక్స్/ డ్రయ్యర్ పెలిన సమయంలో పది మీటర్ల లోపు మనుషులు ఉంటే దాని నుంచి వేగంగా వచ్చే మంటల కారణంగా క్షణాల్లోనే, ఎముకలతో సహా కాలి బూడిద అయ్యే అవకాశం ఉన్నట్లు విశ్లేషకులు తెలుపుతున్నారు. దీంతో ప్రస్తుతం కనిపించకుండా పోయిన వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు, అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం సహాయక చర్యలు వేగవంతం చేయాలని, మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని కంపెనీ యాజమాన్యానికి సీఎం సూచించారు. అలాగే ఈ ప్రమాదంలో గాయపడిన వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

# పాపికొండల యాత్రకు బ్రేక్.

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 2 గోదావరి నదికి వరద ఉద్ధృతి పెరుగుతున్న నేపథ్యంలో పాపికొండల విహారయాత్రను నిలిపివేస్తూ జలవనరులశాఖ ఆదేశాలు జారీ చేసింది. వర్షంతోపాటు గోదావరిలో నీటిమట్టం పెరుగుతున్న కారణంగా ముందస్తు జాగ్రత్తగా ఈ..నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. యాత్ర ప్రారంభమయ్యే తదుపరి తేదీని త్వరలోనే వెల్లడిస్తామని వివరించింది.



# పేదల సేవా కార్యక్రమంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జులై 2

తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు నియోజకవర్గం, మలకపల్లి గ్రామంలో పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ప్రజావేదిక సభలో ప్రసంగించారు.

# గ్రూప్-1పై నేడు మరోసారి తెలంగాణ హైకోర్టులో విచారణ




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 2

గ్రూప్-1 మెయిన్స్‌లో అక్రమాలు జరిగాయని పిటిషన్లు పిటిషనర్ల అభ్యంతరాలపై ఇప్పటికే టి జి టి ఎస్ సి కౌంటర్ దాఖలు హైకోర్టులో వాదనలు వినిపించనున్న టీజీపీఎస్సీ

# నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా సుపరిపాలనలో తొలి అడుగు.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 2

ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించనున్న నేతలు. ఏడాదిలో ఏం చేశాం.. భవిష్యత్?లో ఏం చేస్తామనే అంశాలపై వివరణ. కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించనున్న ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించనున్న నేతలు.

# వైఎస్ జగన్ ను కలిసిన జయవర్ధన్ రెడ్డి కుటుంబసభ్యులు.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 2

ఇటీవల జగన్ రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సత్తెనపల్లిలో గుండెపోటుకు గురై జయవర్ధన్ రెడ్డి మృతి. జయవర్ధన్ రెడ్డి కుటుంబానికి అండగా నిలిచిన వైసీపీ. ఇప్పటికే రూ.10 లక్షల ఆర్థిక సాయం అందజేత.లి జయవర్ధన్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని జగన్ భరోసా.

# ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే అమిలినేని



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 2

అనంతపురం జిల్లా శెట్టూరు మండల కేంద్రంలో ఉన్న ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సందర్శించారు..పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకి పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం డెస్కులు లేవని విన్నవించగా వారి కోసం 40 లక్షల రూపాయలు తన స్వంత నిధులు వెచ్చించి తెప్పించారు త్వరలోనే పాఠశాలకు అందించనున్నట్లు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్వయంగా వెల్లడించారు

# గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ టీచర్ల సేవలు ఏడాది పొడిగింపు



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

SOCIAL WELFARE DEPARTMENT- Renewal of (760) Contract Teaching faculty working in Andhra Pradesh Social Welfare Residential Educational Institutions Society in the State for the Academic Year 2025-2026 - Permission accorded – Orders - Issued.

SOCIAL WELFARE (RS) DEPARTMENT

G.O.RT.No. 167

Dated: 02-07-2025
Read:

From the Secretary, APSWREIS, Lr.Rc.No.Gen./2072428/2023, dt.20.05.2025.

***

ORDER:

In the circumstances reported by the Secretary, APSWREI Society in the reference read above, Government after careful examination of the matter, hereby accords permission to the Secretary, APSWREIS for renewal of the services of (760) Contract Teaching faculty who have worked in the last Academic Year 2024-25 in Dr.B.R. Ambedkar Gurukulams on contract basis for a period of 11 months from 01.06.2025 to 30.04.2026 with a break of one month, in principle as "no work – no pay", for the academic year 2025-26 for smooth running of academic class work and administrative works in Dr.B.R. Ambedkar Gurukulams.

2. The Secretary, Andhra Pradesh Social Welfare Residential Educational Institutions Society shall take necessary action accordingly.

3. This order issues with the concurrence of the Finance Department vide their U.O.No.FIN01-FMU0PC(WEL1)/25/2019-FMU-W-I (847248), dt:19.06.2024.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

M.M.NAYAK
SECRETARY TO GOVERNMENT

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 2

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న 760 మంది కాంట్రాక్ట్ టీచర్ ఫ్యాకల్టీ సేవలను మరో విద్యా సంవత్సరం 2025 – 26 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ప్రభుత్వం.

# కావలిలోతొలి అడుగు కార్యక్రమం



నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ జూలై 2

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కావలి పట్టణంలోని 15వ వార్డులో నిర్వహించే డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి..ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు,కార్యకర్తలు,వార్డు ప్రజలు.మహాలక్ష్మమ్మ దర్శించుకుని నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్న ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి. 15వ వార్డులోఉదయం నుంచి పర్యటించిన ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి స్థానికులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే ఎమ్మెల్యేగా క్రిష్ణారెడ్డి వచ్చిన తర్వాత తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్న స్థానికులు..

# టూరిజం మేనేజింగ్ డైరెక్టర్ నియమితులైన క్రాంతి ఐఏఎస్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 2

మన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా పని చేసి ఇప్పుడు బదిలీ అయ్యి తెలంగాణ రాష్ట్ర టూరిజం,కల్చర్ డిపార్ట్మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ గా నియమితులైన వల్లూరి క్రాంతి(ఐఏఎస్) ని హైదరాబాద్ కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిసి రామచంద్రపురం డివిజన్లో ఉన్న రాయసముద్రం చెరువు లో టూరిజం డిపార్ట్మెంట్ ద్వారా బోటింగ్,కేబుల్ బ్రిడ్జి,స్టాచ్యూ,బోట్ క్యాంటీన్,వాటర్ఫాల్స్,డ్రోన్ షో,ఇతర ఇతర పనులు,అచ్చం దుర్గం చెరువు మాదిరిగా తీర్చిదిద్దాలి అని వినత పత్రం ఇచ్చిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు.ఎండి గారు సానుకూలంగా స్పందించి తమ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తా అని హామీ ఇచ్చారు,

# తప్పు చేస్తున్నారు మూల్యం తప్పదు జైలు వద్ద చెవిరెడ్డి హంగామా

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 2

మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని రెండో రోజు సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. ఈరోజు కూడా జైలు ముందు హంగామా చేశారు చెవిరెడ్డి ఏపీ మద్యం కుంభకోణం కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని సిట్ అధికారులు రెండో రోజు కస్టడీలోకి తీసుకున్నారు. ఈ కేసులో ఏ 38గా చెవిరెడ్డి ఉన్నారు. మూడు రోజుల పాటు మాజీ ఎమ్మెల్యేను సిట్ కస్టడీకి ఇస్తూ ఏసీబీ కోర్టు అనుమతించింది. దీంతో రెండో రోజు విచారణ నిమిత్తం ఆయనను సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకుని సిట్ కార్యాలయానికి తరలించారు. అయితే జైలు వద్ద మరోసారి హంగామా సృష్టించారు చెవిరెడ్డి. జైలు నుంచి బయటికి వచ్చే సమయంలో సిట్ అధికారులు తప్పుల మీద తప్పులు చేస్తున్నారని అరుస్తూ హడావుడి చేశారు. తప్పులు చేసే అధికారులు తర్వాత మూల్యం చెల్లించుకోవలసి వస్తుందంటూ వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మరోసారి హెచ్చరించారు. కాగా... తొలిరోజు కస్టడీకి తీసుకునే సమయంలో కూడా జైలు వద్ద చెవిరెడ్డి హల్చల్ చేసిన విషయం తెలిసిందే. తనపై అన్యాయంగా కేసు పెట్టారని,



అధికారంలోకి వచ్చాక ఎవ్వరినీ వదలమంటూ హెచ్చరిస్తూ పోలీసు జీప ఎక్కారు మాజీ ఎమ్మెల్యే. ఇక ఈ కేసులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పీఏలు బాలాజీ, నవీన్ను ఇండోర్లో అదుపులోకి తీసుకున్న సిట్ పోలీసులు విజయవాడకు తీసుకొచ్చారు. ముందుగా వారిని ఇండోర్ కోర్టులో హాజరుపరిచిన పోలీసులు.. ఆపై ట్రాన్సిట్ వారెంట్పై విజయవాడకు తీసుకొచ్చారు. ఈరోజు బాలాజీ, నవీన్లను సిట్ పోలీసులు ఏసీబీ కోర్టులో హాజరుపర్చనున్నారు.

# సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు పోలీసుల తీరుపై మరోసారి హైకోర్టు ఫైర్

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 2

కమిషనర్లు నెలకోసారైనా ఈ అంశంపై సమావేశం నిర్వహించాలి చట్టవిరుద్ధంగా వ్యవహరించే వారిపై తీవ్ర చర్యలు తీసుకోవాల్సిందే ఓ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ వినోద్‌కుమార్ మండిపాటు హైదరాబాద్ సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా పోలీస్‌స్టేషన్లు మారాయని.. సివిల్ పంచాయితీలకు కేంద్రాలుగా వాటిని మార్చారని పోలీసుల తీరుపై హైకోర్టు మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేసింది. సివిల్ వివాదాల్లో తలదూర్చొద్దని చెప్పినా బెదిరింపులకు దిగుతూ ఏదో ఒక క్రిమినల్ కేసు నమోదు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మంగళవారం ఓ కేసు విచారణ సందర్భంగా మండిపడింది. సివిల్ వివాదాల్లో తలదూరిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, అవి ఇతరులకు తెలిసేలా నెలకోసారి సమావేశాలు నిర్వహించి చెప్పాలని ఉన్నతాధికారులు, పోలీస్ కమిషనర్లను ఆదేశించింది.

ఇదీ నేపథ్యం

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నాగోల్ బండ్లగూడలోని తన ఇంటి విషయంలో పోలీసులు జోక్యం చేసుకుంటున్నారని.. స్టేషన్‌కు పిలిపించి నకిలీ కేసులు సృష్టించారని.. రూ. 55 లక్షలు చెల్లించి ఇంటిపై ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించుకోవాలని ఒత్తిడి తెస్తున్నారని పి. సుదర్శనం అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తెల్లవారుజాము నుంచి రాత్రి 9:30 వరకు స్టేషన్‌లో ఉంచి భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. సమస్యను పరిష్కరించుకోకుంటే జైలుకు పంపాల్సి వస్తుందని హెచ్చరించారని పిటిషన్ పేర్కొన్నారు. సివిల్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న వివాదంలో పోలీసులు జోక్యం చేసుకోవడం చట్టవిరుద్ధమని.. దీనిపై పోలీసులకు తగిన ఆదేశాలివ్వాలని కోరారు. గత విచారణ సందర్భంగా కోర్టుకు హాజరుకావాలని రాచకొండ సీపీ జి.స్యుదీర్‌బాబు, నాగోల్ సీఐని ఆదేశించడంతో మంగళవారం సీపీ ఆన్‌లైన్‌లో, సీఐ నేరుగా విచారణకు హాజరయ్యారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ తడకమల్ల వినోద్‌కుమార్ మరోసారి విచారణ చేపట్టారు.

సీపీకి కోర్టు సూచనలు

ఈ సందర్భంగా సీపీకి న్యాయమూర్తి పలు సూచనలు చేశారు. ఇకపై సివిల్ వివాదాల్లో పోలీసులు తలదూర్చకుండా



నెలవారీగా సమావేశం నిర్వహించాలని.. ఎవరైనా అలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సందేశం ఇవ్వాలని సూచించారు. కోర్టులో వివాదం పెండింగ్‌లో ఉన్నా.. ఇంజక్షన్ ఉత్తర్వులు ఉన్నా పోలీసుల జోక్యంతో పిటిషన్లు హైకోర్టుకు వస్తున్నాయన్నారు. మూడు రోజుల క్రితం ఓ పోలీసు నడిరోడ్డుపై ఒకరిని కొట్టడం చూశానని.. కానీ ప్రొటోకాల్ కారణంగా తాను కారులోంచి కిందకు దిగలేకపోయానని ఈ సందర్భంగా న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. వ్యక్తులను కొట్టే అధికారం ఏ చట్టంలో ఉందని ప్రశ్నించారు. అలాంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సీపీకి స్పష్టం చేశారు.

సివిల్ వివాదాల్లో పోలీసుల జోక్యానికి సంబంధించి న్యాయస్థానాల ఆదేశాలను పోలీసుల స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌వోపీ)లో చేర్చడంతోపాటు ఎస్‌వోపీలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని డీజీపీకి సూచించారు. దీంతో న్యాయస్థానం సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని సుధీర్‌బాబు చెప్పారు. అనంతరం ప్రభుత్వం తరఫున జీపీ మహేశ్‌రాజే వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయమూర్తి జూన్ 19న తనను నిర్బంధించారని పిటిషనర్ చెబుతున్నందున.. ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సీసీ టీవీ ఫుటేజీని కోర్టుకు అందజేయాలని పోలీసులను ఆదేశించారు. అప్పుడే పిటిషనర్‌ను రోజంతా స్టేషన్‌లో ఉంచారా? లేదా? అనేది తేటతెల్లమవుతుందన్నారు. సీసీ ఫుటేజీ సమర్పణపై వివరాలు తెలుసుకొని చెప్పేందుకు ఒకరోజు సమయం కావాలన్న జీపీ విజ్ఞప్తిని న్యాయమూర్తి తోసిపుచ్చుతూ విచారణ వచ్చే వారానికి వాయిదా వేశారు.

# అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక మంత్రి సీతక్క పై, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోకన్నపై తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

**నమస్తే తెలంగాణ పత్రికకు నిప్పంటించిన ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య.**
**నిరంతరం జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు అశోకన్న**
**ఎమ్మెల్యే,ఎంపీ, ఎమ్మెల్సీ, ఎన్నికను తన భుజస్కందాలపై వేసుకొని గెలిపించిన నాయకుడు అశోకన్న.**

మంగపేట మండలం నివాస్ న్యూస్ ప్రతినిధి జులై 2

బుధవారం రోజున మంగపేట మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అత్యవసర సమావేశాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య విచ్చేసి తప్పుడు ప్రచారం చేస్తున్న బి ఆర్ ఎస్ సొంత పత్రిక నమస్తే తెలంగాణ పత్రికను కాల్చారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. గత రెండు మూడు రోజులుగా బి ఆర్ ఎస్ సొంత పత్రిక నమస్తే తెలంగాణ పత్రిక లో ప్రచురిస్తున్నటువంటి తప్పుడు వార్తలను మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం, అదేవిధంగా మా నాయకుడు నిత్యం అనుక్షణం ప్రజాహితమై ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపై ప్రతిక్షణం రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క దృష్టికి తీసుకెళ్తూ ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేస్తు, గత శాసనసభ ఎన్నికలలో పార్లమెంట్ ఎన్నికలలో ఎమ్మెల్సీ ఎన్నికలను తన బుజస్కందాలపై వేసుకొని అత్యధిక మెజారిటీతో అభ్యర్థులను గెలిపించి నిత్యం ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీని బలోపితానికి కృషి చేస్తూ సీనియర్ జూనియర్ అనే భేదం లేకుండా అందర్నీ సమన్వయం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తనదైన శైలిలో ప్రతి గడపగడపకు వాడవాడనా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో నిత్యం చర్చించి ప్రజలందరికీ అందే విధంగా ప్రణాళికలను చేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని 100% విజయతీరాలకు తీసుకెళ్లే విధంగా ప్రణాళికలు చేస్తున్న మా నాయకుడి పై ఎవరో ఆకాశ రామన్న (నాగన్న) పేరుతో ఇష్టం వచ్చిన రీతిలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్న



పై తప్పుడు వార్తలు రాసిన నమస్తే తెలంగాణ పేపర్ యాజమాన్యం తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ బిజెపి బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర వహించాలి ( ప్రజా సమస్యలను ప్రభుత్వానికి సూచన చేసే విధంగా ఉండాలి తప్ప ) ప్రజా నాయకులపైన బురద జల్లలి అనే చిల్లరా రాజకీయాలు మానుకొని ప్రజల మధ్యలో ఉండి ప్రజలకు సేవ చేయాలని అన్నారు ఈ కార్యక్రమం లో. జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నరసింహరావ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయ తుల్లా,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, intuc మండల అధ్యక్షులు తిరుపతి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, గ్రామ అధ్యక్షులు సయ్యద్ హుసేన్, మండల సీనియర్ నాయకులు. కాకర్ల శ్రీనివాస్, ఎర్రంగారి సురేష్, బసరికాని హరికృష్ణ, బోడ బొర్రయ్య, పైగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎడ్ల నరేష్,బోడ రామచంద్ర, ఏంపల్లి విరస్వామి, మూగల చంటి,బసరికాని నాగార్జున, గజర్ల రాజు, మద్దెల ప్రవీణ్, మెడిద సతీష్, భూక్యా కుమార్,దుర్గం ప్రసాద్, బిల్పటి నరేష్, గద్దల సాయి, రవి, తదితరులు పాల్గొన్నారు....

# వెంటిలేటర్పై నటుడు ఫిష్ వెంకట్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 2

సినీ నటుడు ఫిష్ వెంకట్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. రెండు కిడ్నీలు పాడవడంతో గత వారంరోజులుగా వెంటిలేటర్పై వెంకట్కు ట్రీట్మెంట్ చేస్తున్నారు. వైద్య ఖర్చులకు సహాయం కోసం కుటుంబీకులు ఎదురుచూస్తున్నారు. తెలుగు ఇండస్ట్రీలోని స్టార్ హీరోలందరితో కలిసి నటించిన వెంకట్ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు.

# ఖరారైన సమ్మక్క కార్తీక జాతర-2026 తేదీలు




వరంగల్, నివాస్ న్యూస్ జూలై 2

తాడ్వాయి, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం మహా జాతర తేదీలను పూజారుల సంఘం ప్రకటించింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరగనుంది. 28న, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు, 29న సమ్మక్క తల్లి చిలకలగుట్ట నుంచి గద్దెలకు చేరుకుంటారు. 30న, భక్తులు మొక్కులు చెల్లించుకుంటారని పూజారుల సంఘం తెలిపింది. 31న, అమ్మవార్ల వనప్రవేశం ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు.

# అమర్‌నాథ్ యాత్రకు బయల్దేరిన తొలి బృందం



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 2

జమ్ము బేస్‌క్యాంప్ నుంచి బయల్దేరిన బృందం మొదటి బృందంలో 5,892 మంది యాత్రికులు పహల్గామ్ మీదుగా కొనసాగనున్న యాత్ర పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత నో ఫ్లైజోన్‌గా అమర్‌నాథ్ యాత్ర మార్గం

# లాకప్ డెత్ ఘటన. సీఎం క్షమాపణలు!



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 2

తమిళనాడులో ఇటీవల జరిగిన ఓ లాకప్ డెత్ కేసులో మరణించిన అజిత్ కుమార్ కుటుంబ సభ్యులకు సీఎం స్టాలిన్ క్షమాపణలు తెలిపారు. అజిత్ తల్లికి ఫోన్ చేసి మాట్లాడిన సీఎం జరగకూడని ఘటన జరిగిందని, దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ధైర్యంగా ఉండాలని అన్ని విధాలా ఆదుకుంటామని%-% హామీ ఇచ్చారు.

# మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ ఇంట్లో ముగిసిన ఈడీ సోదాలు



హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 02

బాలకృష్ణతో పాటు ఆయన బంధువుల ఇళ్లలోనూ ఈడీ సోదాలు హెచ్ఎండిఏ ప్లానింగ్ విభాగంలో కీలక స్థానంలో పనిచేసిన బాలకృష్ణ పదవిని అడ్డుపెట్టుకుని రూ.కోట్లు అక్రమంగా సంపాదించిన బాలకృష్ణ ఈ ఏడాది జనవరిలో శివ బాలకృష్ణతో పాటు ఆయన కార్యాలయంలో ఈడీ సోదాలు ఏసీబీ ఎఫ్ ఐ ఆర్ ఆధారంగా ఈసీఐఆర్ నమోదు చేసి విచారిస్తున్నఈడీ మనీలాండరింగ్ కి పాల్పడినట్లు శివబాలకృష్ణపై అభియోగాలు

# నార్సింగీ లో భారీగా డ్రగ్స్ పట్టివేత.



శంషాబాద్ నివాస్ న్యూస్ జులై 2

1.5 కోట్ల విలువ చేసే 650 గ్రాముల హెరాయిన్ సీజ్ చేసిన శంషాబాద్ ఎస్ఓటి. విశ్వసనీయ సమాచారం మేరకు నార్సింగీ వద్ద మాటు వేసిన ఎస్ఓటి. ఓ బ్యాగ్ లో హెరాయిన్ తీసుకొని వస్తున్న వ్యక్తిని అదుపులో తీసుకున్న ఎస్ఓటి. 650 గ్రాముల గోదుమ కలర్ హెరాయిన్ గుర్తింపు. రాజస్థాన్ లో కొనుగోలు చేసి హైదరాబాద్ కు తరలించినట్లు సమాచారం. తానే హెరాయిన్ కంజూమ్ చేస్తున్నట్లు ఒప్పుకున్న కేటుగాడు. ఎన్ డి పి ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న నార్సింగీ పోలీసులు. హెరాయిన్ విక్రయించిన వ్యక్తి పై కూడా కేసు నమోదు. తన కోసం వేట కొనసాగిస్తున్న కాప్స్.

# కొవిడ్ వ్యాక్సిన్లపై కేంద్ర ఆరోగ్యశాఖ కీలక ప్రకటన




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 2

ఆకస్మిక మరణాలపై అధ్యయనం చేసిన ఐసీఎంఆర్, ఎయిమ్స్ ఆకస్మిక మరణాలతో కొవిడ్ వ్యాక్సిన్లకు సంబంధం లేదు యువత ఆకస్మిక మరణాలకు మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్.. ప్రధాన కారణంగా అధ్యయనంలో ప్రాథమికంగా గుర్తింపు అంతర్లీన ఆరోగ్య సమస్యలు, ప్రమాదకర జీవనశైలి.. జన్యుపరమైన సమస్యల వల్లే ఎక్కువగా ఆకస్మిక మరణాలు మరణాలకు వ్యాక్సిన్లే కారణమనే ప్రచారం తప్పు-కేంద్రం

# ముగిసిన డిఎస్సి



నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి బ్యూరో : ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన డిఎస్సి పరీక్షల ప్రక్రియ ముగిసింది. జూన్ 6వ తేది నుంచి మొదలైన పరీక్షలు బుధవారం జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ పరీక్షలకు 92.90శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారని మెగా డిఎస్సి కన్వీనర్ ఎంవి కృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. 3,36,307 మంది అభ్యర్థులు అన్ని పోస్టులకు 5,77,694 దరఖాస్తులు చేసుకున్నారని, ఇందులో 5,36,690 దరఖాస్తులకు హాజరయ్యారని తెలిపారు. ఈ పరీక్ష అన్ని ప్రాంతాల్లో సజావుగా, శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా పూర్తిచేశామని పేర్కొన్నారు. బుధవారం నిర్వహించిన ఎస్జిటి తెలుగు, మైనర్ మీడియం పోస్టుల పరీక్షకు 19,879 మంది దరఖాస్తు చేసుకున్నారని, వీరిలో 19,409 మంది హాజరయ్యారని తెలిపారు. అభ్యర్థులకు సహాయ నిమిత్తం గురువారం నుంచి 8125046997, 7995649286, 7995789286, 9398810958 నెంబర్లను అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు.

# ఉద్యోగం లో చేరిన రెండు నెలలకే ఘోరం సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో చాగల్లు యువతి మృతి

## పాశమైలారం ఫ్యాక్టరీ పేలుడులో యువతి మృతి
## మృతురాలు తూర్పుగోదావరి జిల్లా చాగల్లు వాసి ప్రసన్న (22)
## రెండు నెలల క్రితమే ఉద్యోగంలో చేరిన యువతి
## త్వరలో పెళ్లి జరిపించేందుకు తల్లిదండ్రుల ఏర్పాట్లు
## ప్రమాదంతో గ్రామంలో అలుముకున్న విషాద ఛాయలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 2

ఉద్యోగంలో చేరి జీవితంలో స్థిరపడాలనుకున్న ఆ యువతి ఆశలు ఆవిరయ్యాయి. మరికొద్ది రోజుల్లో పెళ్లి పీటలు ఎక్కాల్సిన ఆమెను విధి చిన్నచూపు చూసింది. పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన పేలుడు ప్రమాదం తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఓ యువతిని బలిగొంది. ఈ ఘటనతో ఆమె స్వగ్రామమైన చాగల్లులో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

వివరాల్లోకి వెళితే.. చాగల్లుకు చెందిన శ్రీనివాసరావు, రామలక్ష్మి దంపతుల కుమార్తె పోలిశెట్టి ప్రసన్న (22) తండ్రి శ్రీనివాసరావు తాపీమేస్త్రీగా పనిచేస్తూనే, మదర్‌థెరిసా సేవా సమితి ద్వారా సామాజిక సేవ చేస్తుంటారు. వీరికి ప్రసన్న, ప్రభుకుమారి అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇటీవల డిగ్రీ పూర్తి చేసిన ప్రసన్నకు పాశమైలారంలోని సిగాచీ

# అక్రమ భూ పట్టాలపై దృష్టి పెట్టండి..!

## 22 ఏళ్ల సాగుపై పట్టా ఇవ్వకపోతే...!
## అదే భూమిని భూ దళారులకు ఎలా ఇచ్చారు. ?
## తాడిచర్ల సారయ్యకు న్యాయం చేయండి!







నివాస్ న్యూస్ ములుగు జిల్లా ప్రత్యేక ప్రతినిధి : జూలై 2వెంకటాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద రైతు తాడిచర్ల సారయ్య న్యాయం కోసం అధికారుల మెట్లు మెట్టాలెక్కుతూ బాధతో అర్ధరాత్రులు నిద్రలేని గడుపుతున్నారు. ఈ సందర్భంగా సారయ్య తన ఆవేదనను వెల్లడిస్తూ మాట్లాడుతూ "నేను 2002లో సర్వే నెంబరు 279/4లో 1 ఎకరం 10 గుంటల లావుణి భూమిని కొనుగోలు చేసి సాగు చేస్తున్నా. గత 22 ఏళ్లుగా దానిపై జీవనం కొనసాగిస్తున్నా. కానీ ఇప్పటికీ నాకు పట్టా మంజూరు కాలేదు. అధికారులను ఎన్నోసార్లు అభ్యర్థించానా పట్టించుకోలేదు," అంటూ వాపోతున్నారు.

పట్టా హామీ ఇచ్చి, భూ దళారులకు అప్పగించిన రెవెన్యూ అధికారులు!

భూ భరతి సమావేశాల్లో దరఖాస్తు చేసిన తరువాత సారయ్య కేసును పరిశీలించిన అధికారులు, పీఓటీ కింద ప్రభుత్వ ఆమోదానికి పంపినట్టు తెలిపారు.

ఆమోదం వచ్చినా ఇప్పటివరకు పట్టా ఇవ్వలేదు.

అదే సమయంలో జవహర్‌నగర్‌కు చెందిన తేజావత్ దేవేందర్‌కు అక్రమంగా అదే భూమిపై పట్టా జారీ చేశారు.

"అక్రమ పట్టా రద్దు చేయండి!" – కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సారయ్య

సారయ్య ఈ మేరకు కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్లకు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడం ఆయనను బాధిస్తోంది.

దేవేందర్ అక్రమంగా పత్తి విత్తనాలు నాశనం చేయగా, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన వాపోయారు.

సారయ్య వినతి:

"నాకు న్యాయం చేయండి! దేవేందర్‌కు ఇచ్చిన అక్రమ పట్టాను రద్దు చేసి, నా పేరు మీద పట్టాను మంజూరు చేయండి. రెవెన్యూ, పోలీసు అధికారులు సహకరించాలి."

అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆరోపణలు

30 ఏళ్లుగా సాగుచేస్తున్న భూమిని వేరే వ్యక్తికి ఎలా ఇచ్చారు? అని అడిగితే,

తహసీల్దార్ – "మీ బాధ మీదే. డీటీ చంద్రశేఖర్‌కి తెల్సు. నాకేం తెలీదు," అని చెబుతున్నారు.

ఆర్డీఓ మాత్రం హామీలు ఇచ్చిన తర్వాత, డబ్బుకు కక్కుర్తిపడి భూ దళారులకు పట్టా జారీ చేశాడని సారయ్య ఆరోపిస్తున్నారు.

అంతే కాకుండా – "నీకు దిక్కున కాడ, బాధని మేసుకో!" అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారనీ ఆరోపించారు.

ప్రభుత్వం స్పందించాలి – చట్టపరమైన చర్యలు అవసరం

ప్రజల న్యాయం కోసం పనిచేయాల్సిన అధికారులు పక్షపాతంగా వ్యవహరిస్తే,

ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి?

నిరుపేద రైతుకు న్యాయం జరగకుండా అక్రమాలతో ఆస్తులు లాక్కుంటే %–

ప్రజాస్వామ్యానికి ఇది మచ్చతెచ్చే చర్యగా కాకపోతుందా?

నివాస్ న్యూస్ గళం:

"సారయ్యకు న్యాయం చేయండి!"

"అక్రమంగా జారీ చేసిన పట్టాను తక్షణమే రద్దు చేయండి!"

"డబ్బుకు కక్కుర్తి పడి చేసిన అధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోండి!"

ఇది రైతు ఓ శోధన కాదు – అధికార బలానికి వ్యతిరేకంగా లెగిసిన బాధితుని హృదయగాథ..!

వెంకటాపూర్ రెవెన్యూలోని అధికార బాధ్యతలపై ప్రభుత్వం సీరియస్ గా స్పందించాలి..!

# సమ్మె విరమించాలని అధికారుల బెదిరింపులు

నివాస్ న్యూస్ ప్రతినిధి సమ్మె విరమించాలని, లేకుంటే ఉద్యోగం నుంచి తొలగిస్తామని, టెంట్ ఎత్తేస్తామని కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు బెదిరింపులకు దిగారు.తమ సమస్యలు పరిష్కరించకుంటే ఆత్మహత్యలు చేసుకుంటామని మున్సిపల్ కాంట్రాక్టు ఇంజనీరింగ్ కార్మికులు పెట్రోల్ బాటిళ్లు చేతబట్టుకుని బుధవారం నిరసన తెలిపారు. సమ్మెను నీరుగార్చేందుకు అధికారులు ప్రయత్నించడం దారుణమని, బలవంతపు ప్రయత్నాలకు పాల్పడితే ఆత్మహత్యలు చేసుకుంటామని కార్మికులు హెచ్చరించారు.కార్మికులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగుతుందని జిల్లా అధ్యక్షుడు మనోహర్, నగర అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మధు, ఆంజనేయులు మద్ది భారు, కార్మికులు హెచ్చరించారు. విజయవాడ ధర్నా సెంటర్‌లో వాటర్ సెక్షన్‌లోని కార్మికులు తమ పనిముట్లతో నిరసన తెలిపారు.మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులన్యాయమైన డిమాండ్సను రాష్ట్ర ప్రభుత్వంవెంటనే పరిష్కరించకపోతే శుక్రవారం తర్వాత పారిశుధ్య కార్మికులను కలుపుకొని ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# కరేడులో ఇండో సోల్ కంపెనీ కోసం బలవంతపు భూసేకరణ ఆపాలి.

## ప్రభుత్వ వారిచ్చిన భూసేకరణ ప్రకటన వెనక్కి తీసుకోవాలి.

## సిపిఎం, సిపిఐ, తో సహా 10 వామపక్ష పార్టీలు డిమాండ్






ఉలవపాడు: జూలై 2 నివాస్ న్యూస్ ప్రతినిధి పరిశ్రమ కోసం, ఇండో సోల్ కంపెనీకి, విలువైన భూములను, కాజేయడానికి, బలవంతపు భూసేక రణ చేయడం నిరసిస్తూ, ఉప్పరపాలెం, రామకృష్ణాపురం గిరిజన కాలనీ, పొట్టేనుగుంట గిరిజన కాలనీలను, ఖాళీ చేయించడానికి నిరసిస్తూ, కరేడు గ్రామస్తులు వేలాదిమంది, జాతీయ రహదా రి దిగ్బంధం చేశారు. 39 మందిపై నాన్ బెయిల్ బుల్ కేసులు పెట్టారు. పోలీసు ప్రభుత్వ చర్యలను నేర్పిస్తూ, ప్రజానీకానికి సంఘీభావం తెలియ జేస్తూ, పది వామపక్ష పార్టీలు, బుధవారం నాడు, కరేడు పంచాయతీలోని , రామకృష్ణాపురం, ఉప్పరపాలెం , పొట్టేనుగుంట, అలగాయపాలెం ఎస్సీ కా లనీ, బాల కోటయ్య సంఘం, కరేడు ఊర్లో, పర్యటించే, నాయకులు పలు సభలలో మాట్లాడారు. భయబ్రాంతులతో, మా ఇల్లు, మా భూములు, మా చెట్లు, మా నీరు, పోతున్నాయి, అని కన్నీరుగా, మున్నీ రుగా, విలపిస్తున్న, కరేడు ప్రజానీకానికి, వామపక్షాల పర్యటన ఒక ఊరటం ఇచ్చింది. ఒక ధైర్యం, ఒక భరోసా ఇచ్చింది. మీరు అండగా ఉంటే, మేము, ప్రాణాలైనా ఇస్తాము గాని, మా భూములు, ఆ ఇల్లు మాత్రం మేము వదులుకోము అని, పర్యటన నాయకులఎదుట ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఇండోసాల్ కంపెనీ, భూమాఫియా కంపెనీ. రైతుల భూములు ఆరు చౌకగా కొల్లగొట్టి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడమే ఈ లక్ష్యం. ఒక్క చోట కూడా పరిశ్రమ పెట్టిన పాపాన పోలేదన్నారు. చేవూరులో 5000 కోట్లు పరిశ్రమ కోసం ఖర్చు చేశారు. కానీ 800 మందికి ఉద్యోగాలు ఇస్తామని ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. ఇది సోలార్ కంపెనీ మోసం. మాయమాటలు చెప్పి ప్రజల ఆస్తిని దోచుకోవటమే వీరి పని. కరేడు కంపెనీలు కూడా, ప్రభుత్వం ఐదు వేల కోట్లు ఇండోసాల్ కంపెనీకి, రాయితీ ఇస్తుంది. అంటే కాకులను కొట్టి గద్దలకు వేయడం అంటే ఇదే. 39మంది పై పెట్టిన కేసులు రద్దు చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన భూసేకరణ ప్రకటన రద్దు చేయాలని, బలవంతపు భూసేకరణ ఆపాలని, సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కేవీ ప్రసాద్ మాట్లాడుతూ, కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడుతూ, కరేడు రైతులను సర్వ నాశనం చేస్తున్నారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా, రైతులకు అండగా నిలబడతామని తెలిపారు. సిపిఐఎంఎల్, రాష్ట్ర నాయకులు చిట్టి పాటీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, నాలుగో తేదీ జరిగే గ్రామ సభలో, ప్రజలందరూ పాల్గొని బలవంతపు భూసేకరణ ఆపాలని, మేము భూములు ఇండ్లు ఇవ్వాలని ఆర్జీలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, కటారి అజయ్ కుమార్, మంగళ పుల్లయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు. ఏ. గౌస్, గుడ్లూరు,

ఉలవపాడు, కావలి నాయకులు, జి. వెంకటేశ్వర్లు, జీవీబి కుమార్, కల్లూరు మాల్యాద్రి, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆంధ్రా మాల్యాద్రి,, ఐద్వా నాయకులు ఎస్.కె. మున్వర్ సుల్తానా, మల్లిక, పద్మ, సీపీఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి రామ అంకయ్య దామా అంకయ్య, జిల్లా సహాయ కార్యదర్శి, పి. మాలకొండయ్య, భూసి సురేష్, సిపిఎంఎల్ పార్టీ, సాగర్, పద్మ నంచార్లు, మోహన్, సిపిఐఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు. డి హరినాథ్,, ఎస్ యు సి ఐ నాయకులు, సురేష్, మల్లి కార్జున , సిపిఎం నాయకులు, జాన్,నాగార్జున రామలక్ష్ము మ్మ, మహేష్,శేషమ్మ సుజాత, విజయ్, లలిత, యలమంద య్య, గంగపత్నం రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంకా ఎంత మంది ప్రాణాలు తీస్తారు..?

## ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయడానికి ఎన్నేళ్లు?

## కాంట్రాక్టరు, అధికారులకు కనీస బాధ్యత లేదా..?

## ప్రజలప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?

## మీ వ్యవహార శైలి కారణంగా ప్రభుత్వంపై వ్యతిరేకత

## హైవే నిర్వహణ అధికారులపై ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆగ్రహం

నివాస్ న్యూస్ ప్రతినిధి పశ్చిమ గోదావరి జిల్లా: తణుకు: జూలై 2: ఇంకా ఎంత మంది ప్రాణాలు తీస్తారు...? ఇంత మంది ప్రాణాలు పోతున్నా కనీసం మానవత్వం అంటూ లేదా..? హైవే నిర్వహణ అధికారుల పనితీరు కారణంగా రాష్ట్రప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తి చేయడానికి ఇంకా ఎన్నేళ్లు పడుతుంది...? అంటూ తణుకు ఎమెమల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉండ్రాజవరం జంక్షన్ వద్ద హైవేపై జరుగుతున్న ఫ్లైవర్ నిర్మాణం కారణంగా అధికారుల నిర్లక్ష్య ధోరణితో ఎంతో మంది ప్రాణాలు పోతున్నాయంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో సర్వీసు రోడ్లుపై బురద పేరుకుపోయి ప్రమాదాల్లో గతంలో పలువురు మృత్యువాత పడ్డారు. తాజాగా మంగళవారం రాత్రి సైతం సజ్జాపురం ప్రాంతానికి చెందిన దుర్గాప్రసాద్ అనే వ్యక్తి టిప్పర్ లారీ కింద పడి మృతి చెందడంతో ఎమ్మెల్యే రాధాకృష్ణ స్పందించారు. బుధవారం ఫ్లైవోవర్ నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోనులో మాట్లాడారు. కనీసం క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిని చూడకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఎప్పటికి నిర్మాణం పూర్తవుతుందనే కనీస సమాచారం లేకపోవడం దారుణమన్నారు. బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. గతంలో అనేక పర్యాయాలు అధికారులు, కాంట్రాక్టరు దృష్టికి తీసికెళ్లినప్పటికీ నిర్మాణంలో జాప్యం జరుగుతోందన్నారు. ప్రణాళిక ప్రకారం నిర్మాణ పనులు జరగకపోగా సర్వీసు రోడ్లుపై ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. హైవే నిర్వహణ విభాగం విజయవాడ ప్రాంతీయ అధికారితో ఫోనులో మాట్లాడి తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ముందుగా సర్వీసు రోడ్లు నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను కోరినట్లు చెప్పారు.



# సుపరిపాలనలో తొలి అడుగు ప్రజల సంక్షేమం కోసమే.



విడవలూరు నివాస్ న్యూస్ ప్రతినిధి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కోవూరు నియోజకవర్గ శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీ నాయకులు అందరూ కలిసి గ్రామంలోని 225 బూత్ నందుగల ప్రతి గృహాన్ని సందర్శించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ చెందుతున్నాయా లేదా అనే పర్యవేక్షణ విషయమై, గడప గడపకు తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి ప్రతి కుటుంబ సభ్యులను తెలుసుకుని ఏదైనా కుటుంబంలో పథకాల అమలులో అవకతవకులు ఉన్నట్లయితే వారికి తగు సూచనలు ఇచ్చాము అని చెముకుల శ్రీనివాసులు వెల్లడించారు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాశం శ్రీహరి రెడ్డి, సత్య వోలు సత్యం రెడ్డి , పూండ్ల అచ్యుత్ రెడ్డి , మాతూరు శ్రీనివాసులు రెడ్డి, ఏనేటి ప్రసాద్ గౌడ్, చెముకుల శ్రీనివాసులు యాదవ్, చెముకుల వేణు యాదవ్, చలంచర్ల కామేశ్వరి పాలా జనార్ధన్ కార్యకర్తలు పాల్గొన్నారు

# తొర్రిగడ్డ, కాటవరం ఎత్తిపోతల నుండి సాగునీటి విడుదల

సీతానగరం నివాస్ న్యూస్ ప్రతినిధిసీతానగరం మండలం పురుషోత్తపట్నం వద్ద ఉన్న తొర్రిగడ్డ ఎత్తిపోతల పథకం, కాటవరం ఎత్తిపోతల పథకం నుండి కూటమి నాయకులు బుధవారం సాగునీటిని విడుదల చేశారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, బిజెపి ఇన్‌ఛార్జి నీరుకొండ వీరన్న చౌదరి, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పంపులను ఆన్ చేసి లాంఛనంగా నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ విడుదలైన సాగునీటిని రైతులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజానగరం నియోజకవర్గంలో వ్యవసాయాన్ని పండగ చేయడమే తన లక్ష్యమని, అన్నదాతల కళ్ళల్లో ఆనందం చూడాలని తాను పరితపిస్తున్నానని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు.

# సూపర్ హాల్ లో నేహాశర్మ కైపెక్కిస్తుందే!



నేహా శర్మ అందాల సరాగాల గురించి చెప్పాల్సిన పనిలేదు. బ్యూటీ సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా విరుచుకుపడుతుంది. ఇన్ స్టాగ్రామ్.. ట్విట్టర్ వంటి మాధ్యమాల్లో రెగ్యులర్ గా టచ్ లో ఉంటోంది. నిరంతర ఫోటోషూట్లతో సెల్ఫీ షూట్లతో హీటెక్కిస్తుంటుంది. గడిపేస్తోంది. యూత్లో ఎప్పటికప్పుడుడు చర్చకొస్తుంటుంది. రేర్ గా సిస్టర్ ఐశాశర్మతోనూ ఫోటో సెషన్స్ లో పాల్గొంటోంది. అక్కా-చెల్లి ఇద్దరు కలిసి అందాల దాడికి దిగారంటే? ఆ కథ వేరుగా ఉంటుంది. అయితే ఈసారి అంతటి సాహసానికి పూనుకోలేదు. నేహా శర్మ సోలోగానే అందాల విందు చేసింది. ఇదిగో ఇక్కడిలా ఆరెంజ్ రంగు ఫ్లోరల్ దుస్తుల్లో అందాల ఆరబోతే పనిగా పెట్టుకుంది. క్లీవేజ్ షో సహా థైషో ఆద్యంతం కుర్రాళ్లలో సలపరం పుట్టిస్తుంది. సోఫాపై సగం మడిచిన కాలితో కాకలు రేపుతోంది. విరహవేదన భంగిమలో ఆద్యంతం ఆకట్టుకుంటుంది. షోల్డర్ లెస్ ఫ్లోరల్ క్యాజువల్స్ లో నేహా ఆహా అనిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. నేహాశర్మ అభిమానులు ఆద్యంతం ఆసక్తికర కామెంట్లు పోస్ట్ చేస్తూ మరింత హీటెక్కిస్తున్నారు.

# అక్కడా సౌత్ భామలు సత్తా చాటాలంటోన్న రెజీనా!



రెజీనా కసాండ్రా టాలీవుడ్ లో అప్పుడప్పుడు కనిపించినా? కోలీవుడ్ ..బాలీవుడ్ లో మాత్రం బాగానే సినిమాలు చేస్తోంది. రెజీనా కసాండ్రా టాలీవుడ్ లో అప్పుడప్పుడు కనిపించినా? కోలీవుడ్ ..బాలీవుడ్ లో మాత్రం బాగానే సినిమాలు చేస్తోంది. సొంత భాష తమిళం అమ్మడిని బాగా ఆదుకుంది. వచ్చిన అవకాశాల్ని వినియోగిం చుకుని ఖాళీ లేకుండా పనిచేస్తోంది. ఆరేడేళ్లగా బాలీవుడ్ లో నూ సినిమాలు చేస్తోంది. ఇటీవల రిలీజ్ అయిన జాట్ కేసరి చాప్టర్ 2 చిత్రాలతో మంచి విజయాలు అందుకుంది. నటిగా రెజీనా మరింత పరిణతి చెందింది. ఐటం పాటల్లో సైతం అలరిస్తుంది. తాజాగా రెజీనా సౌత్..నార్త్ భామలను ఉ ద్దేశించి కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకుంది. ఆవేంటో ఆమె మాటల్లోనే. నేను పంజాబీ అమ్మాయి పాత్ర పోషించలేను. పోషించినా అది పరిపూర్ణం కాదు. కానీ ఒక పంజాబీ అమ్మాయి సౌత్ లో ఎలాంటి పాత్ర వచ్చినా పోషించగ లదు. అలాంటి వారిని చాలా క్లోజ్ గా చూసాను. సొంత భాషలో సినిమాలు చేయడం ఏ నటికైనా కంఫర్ట్ గానే ఉంటుంది. కానీ ఒకే భాషకు పరిమితమైతే నటిగా పరిపూర్ణం అయినట్లు కాదు. ఎలాంటి పాత్ర పోషించినా ఆ పాత్ర ప్రభావ వంతంగా ఉండాలి. రెజీనా మంచి పాత్ర పోషించిందని మాట్లాడుకోవాలి. అంత ప్రభావాన్ని చూప గలిగే స్థాయికి చేరుకోవాలనేది నా ఆకాంక్ష. సౌత్ భామలు నార్త్ లో ఎక్కువ సినిమాలు చేయాలని కోరుకుం టున్నాను. అందకు భాష అడ్డంకిగా మారకూడదు. 20 సంవత్స రాలుగా పరిశ్రమలో ఉంటున్నాను. 2018 నుండి హిందీ సినిమాలు చేస్తున్నాను. ఈ ప్రయాణంలో సౌత్ భామలు నార్త్ లో కనిపించింది చాలా తక్కువ.

అక్కడ పరిశ్రమలో మన వాళ్లను చూడాలనుకుంటున్నాను. నేను హిందీలో ప్రావీణ్యం సంపా దించాను. చదవగలను..రాయగలను. కానీ మరింత పర్ఫెక్షన్ కోసం హిందీ ట్యూటర్ కూడా ఉన్నారు. భాషపై ఎంత పట్టుంటే? అంతగా పరిశ్రమలో రాణించగలం అంది.

# అల్లర్ల కేసులో నటి అరెస్ట్... బిగ్ ట్విస్ట్ ఏమిటంటే..?

గత ఏడాది బంగ్లాదేశ్ లో జరిగిన అల్లర్లకు సంబంధించిన కేసులో బంగ్లాదేశ్ నటి నస్రత్ ఫరియాను ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు.గత ఏడాది విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిలో ప్రధాని పీఠం నుంచి దిగిపోయిన షేక్ హసీనా.. ప్రస్తుతం భారత్ లో తలదాచుకుంటున్న సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఆమె పార్టీ అవామీలీగ్ మద్దతుదారులైన హిందూ మైనారిటీలు, వారిప్రార్థనా మందిరాలపై పెద్ద ఎత్తున దాడులు జరిగాయి. ఈ క్రమంలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సమయంలో యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత హసీనాపై హత్య సహా పలు అభియోగాలపై కేసులు నమోదయ్యాయి. నాడు ఆమె బంగ్లా నుంచి పారిపోయి భారత్ వచ్చేశారు. ఈ క్రమంలో ఆమె పార్టీ నేతలతోపాటు, సన్నిహితులపైనా హత్య కేసులు పెట్టారు.ఈ సమయంలో ఆమెబయోపిక్ లో నటించిన నటిపైనా కేసు పెట్టడం గమనార్హం.అవును.గత ఏడాది బంగ్లాదేశ్ లో జరిగిన అల్లర్లకు సంబంధించిన కేసులో బంగ్లాదేశ్ నటి నస్రత్ ఫరియాను ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం ఉదయం ఢాకా నుంచి థాయిలాండ్ కు వెళ్తుండగా.. షాజలాల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లోని ఇమ్మిగ్రేషన్ చెక్ పాయింట్ వద్ద ఆమెను అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు! ఈ సందర్భంగా స్పందించిన ఢాకా ఎయిర్ పోర్ట్ ఇమ్మిగ్రేషన్ యూనిట్ వర్గాలు.హసీనా దేశాన్ని వదిలి పారిపోయిన సమయంలో జరిగిన అల్లర్లలో ఆమెపై హత్యాయత్నం కేసు నమోదయ్యిందని, అందులో భాగంగానే అధికారులు ఆమెను కస్టడీలోకి తీసుకున్నారని తెలిపాయి.

నివాస్ సినిమా న్యూస్



నేహామాలిక్ హాట్ ఇన్ వైట్